



అన్నదాన సత్రంలో భక్తులతో కలిసి భోజనం చేస్తూ..

మొక్కు తీర్చుకున్న అన్నా కొణిదెల

కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో గాయపడడంతో తల్లి అన్నా కొణిదెల తిరుమల శ్రీవారిని దర్శించుకుని తలనీలాలను సమర్పించారు. కొడుకు పేరుతో 17 లక్షలు విరాళంగా ఇచ్చి నిత్యాన్నదానం చేశారు.



'నిషేధం' సరే... 'భరోసా' ఏది..?

నేటి నుంచి చేపల వేటపై ఆంక్షలు

7 వేల మత్స్యకార కుటుంబాలపై ఎఫెక్ట్

సాయం కోసం 3,876 మంది నిరీక్షణ

ప్రజాశక్తి - డెస్క్

సముద్రంలో చేపల వేట నిషేధిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి రానుంది. జూన్ 15 వరకు అంటే 60 రోజులు పాటు చేపల వేట నిషేధం అమలులో ఉండనుంది. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో 75 కిలోమీటర్ల మేర ఉన్న సముద్ర తీరం పై

చేపల వేటపైనే ఆధారపడ్డ 7 వేల కుటుంబాల మత్స్యకారులు ఉపాధి కోల్పోనున్నారు. కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ మత్స్యకార భరోసా పై ఊసెత్తడం లేదు. వైసీపీ ప్రభుత్వం 10 వేలు ఇస్తే తాము అధికారంలోకి వచ్చాక 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం స్పందించడం లేదు. తిరుపతి జిల్లాలో మత్స్యకార భరోసా కోసం అధికారికంగా 3,876 కుటుంబాలు నిరీక్షిస్తుండటం గమనార్హం.

సముద్రంలో చేపల వేట నిషేధిస్తూ ప్రభు త్వ ఉత్తర్వులు సోమవారం అర్ధరాత్రి నుంచి అమలోకి రానున్నాయి. జూన్ 15 వరకు అంటే 60 రోజులు పాటు చేపల వేట నిషేధం అమలులో ఉంటుందని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. బోటు నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. వేటకు వెళ్లిన బోట్లన్ని తీరానికి చేరుకుంటున్నాయి. సముద్రంలో ఉన్న బోట్లకు వైర్‌లైస్ సెట్ల ద్వారా సమాచారం ఇస్తున్నారు. 60 రోజల పాటు 3876మంది మత్స్య కారులకు ఉపాధి ఉండదు. మత్స్య ఎగుమతి కంపెనీ కార్మికులు, లారీ డ్రైవర్లు కూడా తాత్కాలికంగా ఉపాధి కోల్పోనున్నారు. ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు దేశవ్యాప్తంగా సముద్ర వేటను కేం ద్ర ప్రభుత్వం నిలిపివేస్తుంది. ఈ రెండు నెలల కాలంలో మత్స్య సంపద పునరుత్పత్తి జరుగుతుంది. ఈ సమయంలో వేట సాగిస్తే మత్స్య సంపద హరించి పోతుందని, ముందస్తు జాగ్రత్తతో వేట నిలిపివేస్తారు. జిల్లాలోని సముద్ర తీరంలోని 5 మండలాల్లో సముద్ర తీరం విస్తరించి ఉన్న 75 కిలోమీటర్ల పరిధిలో నిషేధ ఆజ్ఞలు అమల్లోకి వస్తుండటం గమనార్హం.

త్వరలోనే మత్స్య భరోసా అమలు

నాగరాజు , మత్స్య శాఖ, జాయింట్ డైరెక్టర్

తిరుపతి జిల్లాలో 75 కిలోమీటర్ల మేర ఉన్న తీర ప్రాంతంలో ఐదు మండలాల్లో 878 బోట్లు ఉన్నాయి. వాటిపై నిషేధం విధించాం. మత్స్య భరోసా కు సంబంధించి 3876 కి ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.





సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు... ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అంటూ అంబేద్కర్‌కు ప్రజాసంఘాల వినతి

పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం

స్కూళ్లు మూతబడకుండా కాపాడుకుందాం..!

ప్రజాశక్తి - డెస్క్

'విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి.. బడులు మూతబడకుండా కాపాడుకుందాం' అని వక్తలు పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలో కచ్చపి కళాక్షేత్రంలో 'విద్యారంగ సంస్కరణలు.. ఆర్థిక అంశాలు'పై రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజా, ఎస్ఎస్ నాయుడు, నవ కోటేశ్వరరావు, జివి రమణ, జ్యోతిబసు, చక్రవర్తి, కె.ముత్యాలరెడ్డి, జిజె రాజశేఖర్, ఎం.సోమశేఖర్‌నాయుడు పాల్గొన్నారు. 2018 లో 38 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండేవారని, కానీ నేడు అది 32.61 లక్షల మందికి తగ్గిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉండాలని, 12వ పిఆర్‌సిని అమలు చేయాలని సదస్సు పేర్కొంది.

'విద్యారంగ సంస్కరణలు' సదస్సులో వక్తలు

'బడిమూత'ను నిరసిస్తూ 'అంబేద్కర్‌కు' వినతి

రాష్ట్రంలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడాన్ని, ప్రభుత్వ స్కూళ్లను మూసి వేయడాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నాటి సాయంత్రం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద 'అంబేద్కర్' విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి నిరసన తెలిపారు. 117, 128 జీవోలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం దొడ్డి మార్గంలో మెమోను తెచ్చి విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, ఐద్వా జిల్లా కార్యదర్శి పి సాయిలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర నేతలు జీవీ రమణ, ఎస్ ఎస్ నాయుడు, ముత్యాల రెడ్డి, మణికంఠ తదితరులు తీవ్రస్థాయిలో విమర్శించారు. తిరుపతి జిల్లాలో 900 కు పైగా పాఠశాలలు మూసివేయబడుతున్న పరిస్థితి అన్యాయమని, కలెక్టర్ నుంచి ఎంఈఓ వరకు ఇదే పనిపై పోటీలు పడి ఒత్తిడి తెస్తున్నారని, ఇది సమంజసమైంది కాదన్నారు.

వెండి నాగ పడగల కొరత

నిలిచిన భక్తుల రాహు కేతు పూజలు

ముందస్తు అంచనా లేని అధికారులు



ప్రజాశక్తి- డెస్క్

శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సోమవారం భక్తులు రాహుకేతు పూజలు చేసుకోలేక ఇబ్బందులు పడ్డారు. శనివారం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం అంబేద్కర్ జయంతి కావడంతో ప్రభుత్వం సెలవు ప్రకటించింది. దీంతో ఆదివారం సాయంత్రం నుంచి రద్దీ మరింత పెరిగింది. సోమవారం రాహు కేతు పూజలకు భక్తులు తరలి వస్తారని దేవస్థానం అధికారులు ముందస్తు అంచనా వేయకపోవడంతో తగిన ఏర్పాట్లు చేయలేదు. దీంతో రాహుకాలం సమయంలో రాహు కేతు పూజ చేయించుకోవడానికి భక్తులు క్యూ లైన్లో వేచి ఉన్నారు. ఉదయం 8 గంటలకి రాహు కేతు టికెట్ కౌంటర్లు మూతపడ్డాయి. వెండి నాగ పడగల కొరత వల్ల టికెట్లు ఇవ్వలేకపోతున్నామని సిబ్బంది చేతలెత్తేశారు. 9 గంటల వరకు భక్తులు క్యూ లైన్లో వేచి ఉండి తర్వాత టికెట్లు కొనుగోలు చేశారు. క్యూలో మంచినీటి సరఫరా కూడా లేదు. నాగ పడగల తయారీ కేంద్రం అయిన మింట్ లో, స్టోర్లో నాగ పడగల నిల్వలున్నా కౌంటర్లకు సరఫరా కాలేదని సిబ్బంది చెబుతున్నారు. దీంతో భక్తులు రాహుకాలంలో రాహు కేతు పూజలు చేయించుకోలేక సతమతమయ్యారు. 500, 750 రూపాయల టికెట్ల క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులు రంగుల గోపురం దాటి నిలుచుకోవాల్సిన దుస్థితి వచ్చింది. నాగ పడగల కొరత కారణంగా భక్తులు క్యూ లైన్ లో ఉన్నారని సిబ్బంది వాకీటాకీల్లో అధికారులకు సమాచారం అందించారు. ఈవో బాపిరెడ్డి ఉదయం 9 గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు. అయినా కౌంటర్ల వద్దకు రాలేదు. ఉదయం 11. 20 గంటలకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అప్పటివరకు అధికారులెవరూ కౌంటర్ వద్దకు రాలేదు. ఫలితంగా సోమవారం రాహుకాలంలో రాహు కేతు పూజ చేయించుకోవాలనే కోరిక భక్తులకు నెరవేరలేదు. నాగ పడగలతో పాటు తమల పాకులు కూడా పూజకు అందుబాటులో లేవు. రద్దీకి అనుగుణంగా పూజా సామాగ్రిని సమకూర్చుకోవాల్సిన సిబ్బంది పట్టించుకోలేదు. సిబ్బందిని అప్రమత్తం చేయాల్సిన అధికారులు కూడా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. మధ్యాహ్నానికి సుమారు 5 వేల పూజలు జరిగాయి. ఆలయానికి 75 శాతం ఆదాయం రాహుకేతు పూజల ద్వారా వస్తోంది. అయినా పూజలు సక్రమంగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. పూజల ద్వారా వచ్చే ఆదాయంలో వాటాల కోసం కొందరు పోటీలు పడుతున్నారన్న అపవాదు మాత్రం మూటగట్టుకుంటున్నారు.



రెండు రోజుల మ్యాజిక్ వర్క్‌షాప్ విజయవంతం

ప్రజాశక్తి -డెస్క్

వేమన విజ్ఞాన కేంద్రం, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల ఉచిత మ్యాజిక్ శిక్షణ వర్క్ షాప్ ను ఆది, సోమవారాలలో వేమన విజ్ఞాన కేంద్రం వేదికగా నిర్వహించారు. మేజీషియన్ యుగంధర్ బాబు శాస్త్రీయ అవగాహనతో కూడిన మ్యాజిక్‌ను పిల్లలకు నేర్పించారు. అనేక మూఢనమ్మకాలతో, మంత్రగాళ్లు, దైవాంశ సంభూతులమని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తూన్నారని, అటువంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇందులో మాయలేదు, మంత్రం లేదు ఉన్నదంతా సైన్స్ మాత్రమేనని అవగాహన కల్పించారు. మ్యాజిక్ కార్డ్స్, మాట వినే బంతి, ఈక్వల్ రోప్స్, నీటిని రంగు మార్చడం ఇలా దాదాపు 50 రకాల మ్యాజిక్ లను ఉత్సాహవంతులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, కార్యదర్శి మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణ, రెడ్డప్ప, బిర్లా నాయుడు, ఓ.వెంకటరమణ, నెల్లూరు మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

డెస్క్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోమవారం సెలవు దినం ప్రకటించాయని, దీన్ని వ్యతిరేకిస్తూ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనలు తుంగలో తొక్కి విద్యార్థులకు తరగతులు నిర్వహించడాన్ని విద్యార్థిసంఘాల నేతలు ఖండించారు. ఎన్ఎస్‌యుఐ, జిఎన్ఎస్, ఎన్ఎల్ఎస్ఎ నేతలు మల్లికార్జున, శివశంకర్‌నాయక్, రాజు ఆధ్వర్యంలో తరగతులు బాయ్‌కాట్ చేసి విద్యార్థులను బయటకు పంపించారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించిన నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.



పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ : కమిషనర్

ప్రజాశక్తి - డెస్క్

నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 22 మందికి సోమవారం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. టిడిఆర్ బాండ్ల కమిటీ సమావేశమై 96 మందికి ప్రీ అప్రూవల్ తీసుకుని అర్హత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇస్తే తరువాత బాండ్లు అందజేస్తామని అన్నారు. వీరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆర్.డి, విజయభాస్కర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'అమరా'లో రోబోటిక్ డే 'ఆఫర్'

ప్రజాశక్తి - రేణిగుంట

తిరుపతి కరకంబాడి సమీపంలోని రేణిగుంటలోని అమర ఆస్పత్రిలో రోబోటిక్ డే సందర్భంగా నిర్వహించిన ఉచిత రోబోటిక్ ఆర్మ్ అసిస్టెడ్ మోకాలి మార్పిడి స్క్రీనింగ్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఛైర్మన్ గొరినేని ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి గొరినేని మాట్లాడుతూ ఈ శిబిరంలో 80 మంది రోగులను ఆకర్షించిందని, 50 మందికి పైగా మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స అభ్యర్థులుగా గుర్తించామని వెల్లడించారు. రోబోటిక్ సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీల ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం, తిరుపతి చుట్టుపక్కల కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలు, చెన్నై ప్రజలకు అధునాతన ఆర్థోపెడిక్ కేర్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యం అని చెప్పారు.





అంబేద్కర్ జయంతి సభలో కలెక్టర్

అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో..



తిరుపతిలో సిపిఎం ఆధ్వర్యంలో..

విద్యతోనే మార్పుకు సాకారం

ప్రజాశక్తి - డెస్క్, యంత్రాంగం

విద్యకు ఎలాంటి ప్రత్యామ్నాయం లేదని, చదువు మనిషిని ఉన్నతస్థానంలో చేరుస్తుందని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 'సేవలు చిరస్మరణీయం' అని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. విద్యతోనే మార్పుకు సాకారం చేయవచ్చని నమ్మిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని, తాను చదువుకున్న విద్యతో ఎంతో ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించారని, ఆయన స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలన్నారు. అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి చెందినవారు కాదని, అందరివాడని అన్నారు. జిల్లాలో సుమారు 160 పైన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 25 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి గహాల్లో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నిధులు 25 కోట్లు రూపాయలు సమీకరించి వర్షాకాలం లోపు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. 1267 యూనిట్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లోన్, సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధికి లబ్ధిదారులకు పంపిణీకి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో కంపెన్సేషన్ 90 శాతం అందించడం జరిగిందన్నారు.

– జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలోని రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, వైస్‌ఛాన్సలర్ జి.ఎస్ఆర్ కృష్ణమూర్తి, ఐఎంఎ నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ దగ్గుమాటి శ్రీహరిరావు, షార్ ఇస్రో సైంటిస్టులు డాక్టర్ టి.శ్రీనివాసరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి నివాళి అర్పించారు.

– ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు వి.హరి ప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జంగంరెడ్డి కిషోర్ దాస్, హేమంత్ రెడ్డి, నరేష్, సదాశివ, హరికష్ణ పాల్గొన్నారు. బిసి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణగౌడ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నే మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రంజిత్, కృష్ణ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీలో సంచాలకులు డాక్టర్ వి.సుమతి, శాస్త్రవేత్తలు డాక్టర్ సి.రమణ, డాక్టర్ కలీముల్లా, డాక్టర్ ప్రతిమ పాల్గొన్నారు. నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుందర్, హరి ప్రసాద్, విజయ్, ప్రకాష్, చెన్నకేశవులు, రాంప్రసాద్ పాల్గొన్నారు.శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

– ఎస్పిడిసిఎల్ కార్యాలయంలో సిఎండి కె.సంతోషరావు ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివద్ధికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎఎసి) వై. లక్ష్మీనరసయ్య, పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, కె.ఆర్.ఎస్ పాల్గొన్నారు. ఎపిఎస్ఇబి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఎండి చేతుల మీదుగా సెక్యూరిటీ గార్డులు, పారిశుధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.జయరామ్, కోశాధికారి శంకరయ్య, లైజన్ అధికారి పి.మురళి పాల్గొన్నారు. డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఈఈ విన్నకోటి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

– తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. తుడ ఇన్‌ఛార్జి సెక్రటరీ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి పాల్గొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



– టిటిడి పారిశుధ్య కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రధాన కార్యదర్శి జి.మార్కొండయ్య తెలిపారు.

రాజ్యాంగానికి రక్ష ఎర్రజెండా

మతోన్మాదాన్ని ఎదిరిద్దాం : వామపక్షాలు

ప్రజాశక్తి - డెస్క్

'మతోన్మాదాన్ని ప్రశ్నించడమే కాదు, ఎదిరించాలి' అని వామపక్షాలు ఉద్ఘాటించాయి. పార్లమెంటులో అంబేద్కర్ని అవమానించి నేడు ఆయన జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న మతోన్మాదులపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ నవభారత నిర్మాణం కోసం, ప్రజాస్వామ్యం కోసం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కషి అనిర్వచనీయం అని అన్నారు.దేశవ్యాప్తంగా పేరొందిన ఎందరెందరో ఉద్ధండులు, ప్రముఖులు ఆయన సమకాలీనులు గానూ, ప్రత్యర్థులుగాను ఉన్నారన్నారు. మహర్ కులంలో జన్మించి, విద్యార్థి దశ నుంచే సమాజం చేత దుర్భరమైన వివక్షను, అవమానాలను ఎదుర్కొన్న అంబేద్కర్ గొప్ప మానవతావాది, సమతావాది, హేతువాది, స్వేచ్ఛావాది. చిన్నతనం నుంచే నిరుపేద దళిత వర్గాల సముద్ధరణే లక్ష్యంగా జీవించాడన్నారు. ఆయన ఏ వత్తి చేపట్టినా తన లక్ష్యానికి మాత్రం దూరం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి సుబ్రమణ్యం, కే వేణుగోపాల్, ఎస్ జయచంద్ర, పి సాయి లక్ష్మి, ఎన్ మాధవ్ కష్ణ, పి బుజ్జి, జి బాలసుబ్రమణ్యం, పి చిన్న, ఎం నరేంద్ర పాల్గొన్నారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో గండికోట నాగ వెంకటేష్, కెఆర్ఎస్ మణ్యం, మునిరాజ ఆధ్వర్యంలో నిర్వహించారు. శెట్టిపల్లి భూబాధితుల సంఘం అధ్యక్షులు రాధాక్రిష్ణ పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తిలో పుచ్చలపల్లి సుందరయ్యభవన్‌లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. 'రాజ్యాంగానికి రక్ష ఎర్రజెండా' అని ఉద్ఘాటించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మోడీ విధానాలతో ముప్పు పొంచి ఉందనీ, దాన్ని కాపాడుకోకాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. నాయకులు రెడ్డిపల్లి సురేష్, గంధం మణి, పెనగడం గురవయ్య, రాపూరు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

– ఎస్వీ యూనివర్సిటీలో 'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి' అంటూ ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు గండికోట చినబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. ఎస్వీయూ బిల్డింగ్ నుంచి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సామాజిక న్యాయం వర్ధిల్లాలి, కులవివక్ష నశించాలి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ అధ్యక్ష, కార్యదర్శి నరసన్న, వినోద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు అక్బర్, రవి లు, గర్ల్స్ కార్యదర్శి గీత పాల్గొన్నారు.ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మాజీ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

– వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కార్యదర్శి మల్లారపు నాగార్జున, నడ్డినారాయణ, నెల్లూరు మునిలక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత కృషి చేయాలన్నారు.

– తిరుపతి రైల్వేస్టేషన్ పార్సిల్ ఆఫీసు సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తల్లిదీవెన ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎడిఫై స్కూలు కరస్పాండెంట్ ఛైర్మన్ ప్రణీత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూనియన్ నాయకులు శ్రీరాములు, జగదీష్, విగ్నేష్ పాల్గొన్నారు.

గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలి : సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

బిజెపి అంబేద్కర్ స్ఫూర్తికి గండికొడుతోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ దుయ్యబట్టారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పును బిజెపి నేతలు బేఖాతరు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టసభలపైన కోర్టుల జోక్యం ఎక్కువయ్యిందని గవర్నర్లు వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలన్నారు. గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ కూడలి వరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

– వైసీపీ ఆధ్వర్యంలో పద్మావతీపురం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పిస్తున్న తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి, నగర అధ్యక్షులుగు మల్లం రవిచంద్ర రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉదయ్ వంశీ, కార్పొరేటర్లు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.– అణగారిన వర్గాల ఆత్మ బంధువు బి.ఆర్.అంబేద్కర్ అని, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ న్యాయ నిపుణులు శ్రీ శ్రీకాంత్ పేర్కొన్నారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో అంబేద్కర్ జయంతి జరిగింది. విజయవాడకు చెందిన ప్రముఖ పాత్రికేయులు విద్యా సాగర్ రావు పాల్గొన్నారు.

– రేణిగుంట సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జోహార్లు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆణిగుంట గ్రామ సర్పంచి నగేష్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నాయకులు ఐజయ్య, మురళి, వెంకటరమణ, మునిస్వామి, రత్నబాబు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ధనమ్మ, భాగ్యలక్ష్మి, సంఘమిత్ర అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, మనీలా, కుళ్లాయప్ప పాల్గొన్నారు.


షైనింగ్ స్టార్ అవార్డుకు ప్రేమ్ కుమార్



ప్రేమ్ కుమార్‌కు బహుమతి అందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మెకానికల్, ఆటోమొబైల్ గ్రూపుకు చెందిన ప్రేమ్ కుమార్ 977 మార్కులు సాధించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డు మంత్రి లేకేష్ చేతుల మీదుగా అందుకోనున్నారని తెలిపారు. ప్రేమ్‌కుమార్‌కు ప్రోత్సాహకంగా రూ.5000 అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు డా. పి.ఏకాంబరాచారి, కె ప్రసాద్, జయప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.


పాలాభిషేకం మహోత్సవంలో రోజా



అమ్మవారి ఆలయంలో మాజీ మంత్రి ఆర్ కె రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తిరుత్తణి తాలూకా, మద్దూరు గ్రామంలో మహిషాసురమర్దని అమ్మవారి 25వ వార్షికోత్సవం, తమిళ నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారికి సోమవారం నిర్వహించిన 1008 కుండల పాలాభిషేక మహోత్సవంలో మాజీ మంత్రి రోజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..అధైర్య పడొద్దు



మస్తానమ్మను పరామర్శిస్తున్న ఎంపీ గురుమూర్తి తదితరులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడుకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు కొండూరు సునీల్ రెడ్డి తల్లి కొండూరు మస్తానమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌లు తిప్పవరపాడు గ్రామానికి విచ్చేసి పరామర్శించారు. వారి వెంట వైసిపి నాయకులు మెట్టా రాధాకృష్ణారెడ్డి, ఎంపిపి గురవయ్య, మాజీ ఏ.ఎం.సి గోవర్ధన్, అట్ల శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్‌లు వసంత్ కుమార్ రెడ్డి, బల్లి వెంకటేశ్వర్లు, కొండూరు హరి బాబు రెడ్డి, ఎల్లా శ్రీనివాసులు రెడ్డి, మాగ్దుమ్, వెంకట రమణ రెడ్డి, దయాకర్, జగదీష్, దేగ పూడి కృష్ణయ్య, జనార్ధన్ రెడ్డి, మనుబోలు కృష్ణయ్య, సుభాన్ అశోక్, అబ్దుల్లా, మహేంద్ర, వెంకట రమణ, దయాకర్‌లు ఉన్నారు.

ఘనంగా ధనపాల్ జన్మదిన వేడుకలు



కేక్ కటింగ్ చేస్తున్న ధనపాల్‌కు టిడిపి నాయకుల అభినందనలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ జన్మదినాన్ని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు, పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో గేటు పుత్తూరులోని ధనపాల్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా తమిళ ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తమిళ సోదరులకు అత్యంత ముఖ్యమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలో కలిశాలతో, కావిళ్లతో స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించి, ఊరేగింపుగా వెళ్లి వేడుకలు జరుపుకున్నారు.

జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి - నాయుడుపేట: విలేకరులందరూ కలసికట్టుగా ఉండి, మన హక్కుల సాధనకై పోరాడాలని నాయుడుపేట శ్రీ బాలాజీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ధారా రవి బాబు అన్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు లాయర్ దారా రవిబాబు జన్మదిన వేడుకలు నాయుడుపేటలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. వేడుకలను నాయుడుపేటకు చెందిన పలువురు లాయర్లు, విలేకరులు, అయన శ్రేయోభిలాషులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న విలేకరులకు ప్రభుత్వ పరంగా అనేక సదుపాయాలు కలవని కానీ చాలా మందికి అవి అందలేదని విలేకరులందరూ కలిసికట్టుగా నిలబడి ప్రభుత్వం నుంచి మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన జన్మదిన వేడుకలు విచ్చేసిన వారందరూ పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

నేడు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

విశ్వసనీయతగా ఉంటాయా..? తూతూ మంత్రంగా ఉంటాయా..?

ప్రజాశక్తి -కోట : కోట మండలం, స్థానిక మండల కార్యాలయం వద్ద ఉపాధి హామీ పనులపై నేడు తనిఖీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం జిల్లా పిడి శ్రీనివాస ప్రసాద్, తదితర అధికారులు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నారని సమాచారం. కోట మండలంలో పలు పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లు ఇటీవలన పత్రికల్లో కథనాలు రావడం అందరికీ తెలిసిందే. అయితే ఇంతక మునుపు కూడా ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని పలువురు విమర్శలు చేయడం జరిగింది.అంతేకాకుండా జిల్లా స్థాయి అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోతున్నారనే అనుమానం ప్రజల్లో ఉంది. ప్రస్తుతం కోట మండలంలో ఉపాధి హామీ పనుల్లో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు తలెత్తుతున్నాయి. అయితే మంగళవారం జిల్లా ఉపాధి హామీ పథకం అధికారులు చేసే తనిఖీల్లో నిజా నిజాలు ఎలా ఉంటాయోనని ఆసక్తికరంగా కోట ప్రజల ఎదురుచూస్తున్నారు. ఒకవేళ తనిఖీల్లో అవకతవకలు జరిగితే సంబంధించిన అధికారులపై తగిన చర్యలు ఉంటాయా అనేది ఉపాధి హామీ జిల్లా అధికారులపై ఉంటుందని చెప్పవచ్చు.

ఎస్వీయూలో రెక్టార్ పోస్ట్ భర్తీ అయ్యేనా..?

▪ అగమ్య గోచరంగా అకడమిక్ అంశాలు ▪ రెక్టార్ విధులు నిర్వహిస్తున్న సిడిసి డీన్ ? ▪ అధికారులు, ప్రిన్సిపాల్స్ మధ్య సమన్వయ లోపం




ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత మూడు సంవత్సరాలకు పైగా రెక్టార్ పదవి ఖాళీగా ఉంది. 75 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఒకప్పుడు రాయలసీమలోని అన్ని జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని డిగ్రీ కళాశాలలు, పీజీ సెంటర్లలోని అకడమిక్ అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిశీలిస్తూ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యక్షులతో ప్రత్యేకమైన సమావేశాలు నిర్వహించి అకడమిక్స్ సంబంధించిన నిర్ణయాలను తీసుకుని నియమ, నిబంధనలను అమలుపరిచేవారు. ఈ అకడమిక్ అంశాలను వర్సిటీ నియమ, నిబంధనలను అకడమిక్ సెనేట్‌లో ఎస్వీయూ రెక్టార్ అధ్యక్షతన అన్ని కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యక్షులు పాల్గొనేవారు. అంతటి ఘన చరిత్ర కలిగిన, ప్రాముఖ్యత ఉన్నటువంటి ఎస్వీయూ రెక్టార్ పదవి నేడు కనుమరుగు కావడం శోచనీయం. ఇప్పటికీ ఎస్వీయూ పరిధిలో 270 కి పైగా అనుబంధ డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఏ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాల అన్నింటికి అకడమిక్ పరంగా అనేక అంశాలను నిర్ణయించడం, కొత్త కరికులం తయారుచేసే అంశాలు చేయడం వంటివి ఎస్వీయూ రెక్టార్ పర్యవేక్షిస్తూ ఉంటారు. గత ప్రభుత్వంలోని విసి ఆచార్య రాజారెడ్డి సమయంలో రెక్టార్‌గా ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన సంవత్సరం కాల పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆ పదవి కోసం పలువురు ఆచార్యులు పోటీ పడ్డారు. అయితే కొన్ని అనివార్య కారణాల వలన ఆ పదవిని ఆ విసి ఉన్నంతవరకు నియమించకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలోని రెండు సంవత్సరాల కాలంలో రెక్టార్ పోస్టు పదవిలో ఎవరిని నియమించకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు పలుమార్లు వినతి పత్రాలు అప్పటి వీసీకి సమర్పించారు. కనీసం కూటమి ప్రభుత్వంలో నైనా వర్సిటీకి శాశ్వత విసిని నియమిస్తారని వర్సిటీ విద్యార్థులు పరిశోధకులు, ఆచార్యులు, విద్యార్థి సంఘాల నేతలు ఎంతో గొప్పగా ఊహించుకొని ఆశించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి కూడా సంవత్సర కాలం పూర్తయినప్పటికీ రెక్టార్ పదవిలో ఎవరిని నియమించుకోకపోవడం దారుణమని పలుమార్లు వివిధ విద్యార్థి సంఘాల నేతలు పత్రిక ముఖంగా వెల్లడించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, వర్సిటీ ఇంచార్జ్ విసికి విద్యార్థి సంఘాల నేతలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన సీనియర్ ఆచార్యులను రెక్టార్ పదవిలో నియమించాలని వినతి పత్రాలు అందజేశారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఎస్వీయూలో శాశ్వత ఉపకులపతిని నియమించడంలో పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాలు తీవ్రంగా విమర్శించారు. వర్సిటీలో రెక్టార్ పదవి ఖాళీగా ఉండటంతో పలు అకడమిక్ అంశాలలో గట్టి నిర్ణయాలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దీంతో అకడమిక్ పరంగా వర్సిటీ దాదాపుగా పది సంవత్సరాలు వెనుకబడిపోయిందని విద్యావంతులు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి విషయంలోనూ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేక ఉన్నత విద్యా మండలి ఆదేశాలను పాటిస్తున్నామని కల్లబొల్లి కబుర్లు చెబుతూ విభాగాలు విలీనం చేస్తూ విద్యార్థుల సంఖ్యను ఉన్నత విద్యలో తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. వర్సిటీలో ఉన్నత విద్యలు విద్యలో ప్రతి ఏటా చేరే బడుగు, బలహీనవర్గాల నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యను చదివేందుకు అవకాశం లేక దూరం అవుతున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. దీనిపై పలుమార్లు వర్సిటీలో బడుగు, బలహీన, నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టాలని, కోర్సుల సీట్ల సంఖ్యను పెంచాలని వర్సిటీ ఇన్చార్జి విసికి విద్యార్థి సంఘాల నేతలు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారు. అయినా సమస్యలన్నిటిని గాలికి వదిలేసి, ఇన్చార్జి పాలనలో వర్సిటీలో పరిపాలన గాడి తప్పిందని వర్సిటీలోని అన్ని వర్గాల వారు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గత ప్రభుత్వంలో చేసిన తప్పులని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్యాశాఖ మంత్రి, ఉన్నత విద్యాశాఖ మండలి అధికారులు చేస్తుండడం హేయమైన చర్యని విద్యార్థి సంఘాల నేతలు బహిరంగంగానే తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నేతలు, వర్సిటీ ఉన్నతాధికారులు విశ్వవిద్యాలయ అస్తిత్వాన్ని కాపాడాలంటే వర్సిటీలో ఉపాధి కల్పించే కోర్సులను, వివిధ కోర్సుల్లో సీట్ల సంఖ్యను పెంచుతూ, వర్సిటీకి ఆదాయ వనరులైన ప్రస్తుతం ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. వీటన్నిటిపై కళాశాల ప్రిన్సిపాల్స్‌తో చర్చించి సరైన నిర్ణయం తీసుకునే అధికారం ఒక రెక్టార్ మాత్రమే ఉంది. అటువంటి కీలకమైన పదవిలో వర్సిటీలో సీనియర్ ఆచార్యుల నియమించకపోవడం దారుణమైతే, ఆ పదవికి సంబంధించిన అధికారాలను సిడిసి డీన్ చేత చేయించడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలోని నేతలు వర్సిటీలో శాశ్వత ఉపకులపతిని నియమించి, వర్సిటీలో కీలక పోస్టు అయినటువంటి రెక్టార్ పదవిలో సీనియర్ ఆచార్యులను నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన అకడమిక్ అంశాలలో లోతైన పరిశీలన కలిగిన వ్యక్తిని నియమించాలని విద్యార్థి సంఘాల నేతలు, పరిశోధకులు, సీనియర్ ఆచార్యులు కోరుకుంటున్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి: ప్రణీత్



విద్యార్థిని అభినందిస్తున్న ప్రణీత్





ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రణీత్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రణీత అన్నారు. ఫౌండేషన్ ద్వారా 2024లో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ ను అందించి వారి ప్రతిభకు ప్రణీత్ బాటలు వేశారు. లక్ష్మణ్, ఉషశ్రీలకు రెండు సంవత్సరాల పాటు ఉచిత విద్యను పొందేలా ప్రణీత్ ఫౌండేషన్ నుండి తగిన ఆర్థిక సహకారాన్ని అందించారు. తిరుచానూరులోని సంస్కృతి జూనియర్ కళాశాలలో వీరు ఇరువురు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో లక్ష్మణ్ 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించడంతో విద్యార్థిని ప్రణీత్ ప్రత్యేకంగా అభినందించారు. విద్య శక్తివంతమైన ఆయుధమని, ఆ విద్యతోనే ప్రపంచాన్ని మార్చే శక్తి ఉంటుందని నెల్సన్ మండేలా అన్నారన్నారు. మంచి లక్ష్యంతో జీవిత ఉన్నతకి కృషి చేయాలని విద్యార్థికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల లక్ష్మణ్ ప్రణీత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీలకతీతంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అంబేద్కర్ జయంతి సందర్భంగా కేకును కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: సమాజంలో అంటరానితనాన్ని వీడి సమసమాజ స్థాపన జరగాలని కృషిచేసిన దార్శనికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళంలో పార్టీల గతీతంగా జయంతి ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం



అన్నదానం చేస్తున్న ప్రణీత్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రణీత్

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ప్రణీత్ ఫౌండేషన్, తల్లి దీవెన ఆటో స్టాండ్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి నగర పరిధిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి నాణ్యమైన భోజనాన్ని అందించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు ప్రణీత్ తెలిపారు. సేవా కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు.


గ్లోబల్ లా కళాశాలలో అంబేద్కర్ జయంతి



అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: సమాజంలో సమానత్వం కోసం కృషి చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని గ్లోబల్ న్యాయ కళాశాలలో జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ బెహరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రచించే సమయంలో అనేక దేశాల్లో పర్యటించి ఆయా దేశాల రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రచిస్తూ అవసరమైన సంస్కరణలను చేయాలని సూచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పాశం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి అని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అశోక్ నగర్ అండర్ బ్రిడ్జి వద్ద నాయకులు గోను శివకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.


గూడూరు పట్టణం, సి.పి.యం. పార్టీ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కె.వి.పి.ఎస్. అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఎంపిడివో కార్యాలయంలో ఎంపీ డివో మధుసూదన్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గూడూరు, ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు ఆధ్యక్షతన మున్సిపల్ పారిశుద్య కార్మికులు, అంబేద్కర్ జయంతి సందర్భంగా వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. తాహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జనార్దన్ రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గిడ్డయ్య, చిన్నగొట్టిగల్లులో టీడీపీ నాయకులు కొట్టే శివకుమార్ తదితరులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - బాలాయపల్లి : జయంపు హరిజనవాడలో అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురు స్వామి, జయంపు హరిజనవాడ యువకులు పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: సత్యవేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్, సత్యవేడు, వరదయ్యపాలెం, నాగలాపురం మండలాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి మెలుగు రమేష్‌లు అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మునస్వామి, తిరుమల్ రెడ్డి, కృష్ణయ్య, అముల్ రోస్లిన్, సుశీలమ్మ పాల్గొన్నారు.

అన్ని వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.. అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే కాదు, అన్ని వర్గాలకు ఆశాజ్యోతని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని పార్కు సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షులు రమణ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంపీటీసీ బాలసుందరం రెడ్డి, టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రామచంద్రపురం : అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కోరారు. సోమవారం ఆర్‌సి పురంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో, పోలీస్ స్టేషన్లో, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శేఖర్, ఈశ్వర్, హెడ్ కానిస్టేబులు, మదన్మోహన్, పరమేశ్వర్ రెడ్డి. వెంకటేష్, త్యాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రాస్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటి యు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డీపల్లి చెంగయ్య నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయ కులు ప్రసాద్, సుబ్రహ్మణ్యం, రమణయ్య, పోలయ్య, శుభ రత్నమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ కూడలి వద్ద అంబేద్కర్ కమిటీ నాయకులు, టిడిపి, వైసీపీ నాయకులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కాంపాలెంలో సర్పంచ్ ముని రాజా, కిత్తేరి గ్రామ సర్పంచ్ రామ్మూర్తి , బిఎన్‌కండ్రిగ మడలం నిర్మకోట గిరిజన కాలనీలో సిపిఎం రమణయ్య, కనమనంబేడులో అంబేద్కర్ కమిటీ నాయకులు అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : అంబేద్కర్ జయంతి సందర్భంగా సీతారామపేట అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు, నాయకులకు సూచించారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో.. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, పార్టీ నాయకులు కరీముల్లా, రాంబాబు, ధర్మారెడ్డి, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాయుడుపేట:



సిఐటియు ఆధ్వర్యంలో

నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కుమార్ సిఐటియు జిల్లా నాయకులు శివకవి ముకుంద, మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి కె.విజయమ్మ, ఐద్వా కన్వీనర్ చంద్రకళ, చిన్నమ్మ, విజయమ్మ, రజక సంఘ నాయకులు పుట్టయ్య, సభ్యులు అంకయ్య, వెంకటేశ్వర్లు ,వెంకయ్యలు అంబేద్కర్‌కు నివాళు లర్పించారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



మనోహర్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్ : మండల పరిధిలోని పాలెంపాడు గ్రామానికి చెందిన మనోహర్ (55) గత నెలలో మండల కేంద్రం, ఏకొల్లు క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇతనికి నెల్లూరు, తిరుపతిలో మెరుగైన వైద్యం అందించారు. ఈ క్రమంలో తిరుపతిలోని ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు.


ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న వాహనం


ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: శేషచల అటవీ ప్రాంతం నుండి అక్రమంగా తరలించకపోతున్న 6 ఎర్రచందనం దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి రేంజ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఆదివారం సాయంత్రం నుండి తిరుపతి రేంజి పరిధి ఆంజనేయపురం చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీని చేపట్టామన్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా వేగంగా వచ్చిన తమిళనాడు రిజిస్ట్రేషన్ గల వాహనం అటవీశాఖ సిబ్బందిని చూసి వాహనాన్ని విడిచిపెట్టి పారిపోయారన్నారు. వాహనాన్ని పరిశీలించగా ఆకుకూరల మధ్యన 260 కేజీల బరువున్న ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఫ్ఎస్ఓ రమేష్ బాబు, ఎఫ్బిఓ వెంకటేశ్వరరావు, చెక్పోస్ట్ వాచర్లు పాల్గొన్నారు.

46 మందికి సీఎం నిధి నుంచి సాయం



ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: నియోజవర్గ పరిధిలో ఉన్నత వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకున్న 46 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ.52.72 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేసి బాసటగా నిలిచారు. రాజకీయాలకతీతంగా నిజమైన సాయం అందాల్సిన వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని బొజ్జల భరోసా ఇచ్చారు. టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గరుడ రూఫింగ్స్ ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: తిరుపతి–కరకంబాడి మార్గంలోని తిరుమలరెడ్డి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గరుడ రూఫింగ్స్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి నగరాభివృద్ధికి రూఫింగ్స్ యూనిట్లు అవసరమన్నారు. ప్రొప్రైటర్ యుగంధర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్, డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ దివాకర్ రెడ్డి, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, టిడిపి తిరుపతి రూరల్ మండలం నాయకులు మధు, బిజెపి నాయకులు వరప్రసాద్, సంస్థ భాగస్వామ్యులు గిరిరెడ్డి, బాలకృష్ణ, మణి, దాము, ఆవుల సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

పశు వైద్యాధికారిణిగా అశ్విని బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: కాటూరు పంచాయతీకి చెందిన పశువుల వైద్యశాలకు వైద్యాధికారిణిగా సోమవారం ఉదయం అశ్విని బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో అన్నమయ్య జిల్లా నందులూరు మండలం, పాటూరు వైద్యశాలలో వైద్యాధికారిణిగా పనిచేస్తూ, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు పశు వైద్యశాలకు రావడం జరిగింది.

తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి -కోట : కోట మండలం, విద్యానగర్ సెంటర్లో సోమవారం తూనికల శాఖల అధికారులు పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. గూడూరు లీగల్ మెట్రాలజీ శాఖ సీఐ మల్లేశ్వర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.

వంద పడకల ఆసుపత్రిగా సిహెచ్‌సి

వసతుల ఏర్పాటుకు చర్యలు: ఎమ్మెల్యే

అట్టహాసంగా అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్ : వికోట మండల కేంద్రమైనలోని సిహెచ్‌సి ఆసుపత్రిని 30 నుంచి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయనున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైద్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గాను, సభ్యులుగా ధీరజ్, సుకన్య, పద్మనాభంలతో కలసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వీ.కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నమోదు అవుతున్న ఓపి ఆధారంగా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, వీలైనంత త్వరగా ఆసుపత్రిని వంద పడకలకు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆస్పత్రికి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందని ఇక్కడి వైద్యులు, సిబ్బందితోపాటు ప్రస్తుత కమిటీ సభ్యులు సమన్వయంతో మెరుగైన సేవలందించి మరింత మంచి పేరుని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను త్వరితగతిన పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా సేవలకు తగిన విధంగా సిబ్బంది నియామకం, ఆస్పత్రి ఆవరణలో తాగునీటి సౌకర్యం, పోస్టుమార్టం గది ఏర్పాటు కృషి చేస్తామన్నారు. తదనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశమై సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు నగరంలోని బాలాజీ కాలనీలో చోటు చేసుకుంది. మృతురాలు యాస్మిన్ (26) తల్లిదండ్రులు తమ కుమార్తె ఇంట్లో ఉరేసుకొని మృతి చెందడానికి అత్త ఇంటి వేధింపులే కారణమంటూ ఉండగా, యాస్మిన్ భర్త సాయితేజ తన భార్యను ఆమె తల్లిదండ్రులే హత్య చేశారంటూ ఆరోపిస్తున్నారు. హిందూ యువకుడిని వివాహం చేసుకుందనే కారణంతోనే హత్య చేశారని, ముమ్మాటికి ఇది పరువు హత్య అనే ఆరోపిస్తున్నారు. యాస్మిన్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందా లేదా ఇది పరువు హత్య అనే విషయం పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

గాలివాన బీభత్సం

ప్రజాశక్తి -వెదురుకుప్పం, ఎస్ఆర్‌పురం: జిడి నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం, ఎస్ఆర్‌పురం మండలాల్లో మంగళవారం గాలీవాన బీభత్సం సృష్టిం చింది. గ్రామాల్లో విద్యుత్ తీగలు తెగి పడ్డాయి. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు సైతం నేల కూలాయి. దీంతో విద్యుత్ సరఫరా ఆగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. తీవ్ర గాలుల కారణంగా సుమారు మూడు ఎకరాల్లో వరి పంట నేల వాలింది. మామిడి కాయలు రాలిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం ఎదురైంది. అధికారులు మొత్తం నష్టం అంచనా వేయాల్సి వుంది.

వెదురుకుప్పం మండలంలోని ఎగువ కనకాపురంలో గాలివాన బీభత్సం సృష్టించింది. సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన గాలి వచ్చింది. ఈ గాలి వానకి మామిడి కాయలు రాలి పోయాయి. ఆ గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.. ఆస్తి నష్టం భారీగా ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.

ఎస్ఆర్‌పురం మండలంలో సోమవారం సాయంత్రం గాలి వాన బీభత్సంతో చిత్తూరు –పుత్తూరు జాతీయ రహదారిపై నెల వాయి గ్రామం వద్ద భారీ వృక్షం కూలి పోవడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. రాక పోక లకు తీవ్ర అంత రాయం కలిగింది. గంగమ్మ గుడి వద్ద బాలాజీ నాయుడుతో పాటు మరి కొంత మంది రైతుల వరి పంట గాలికి సుమారు మూడు ఎకరాలు నేల వాలింది. మండలంలో ప్రస్తుతం వరి పంట ఎక్కువగా ఉండటం వల్ల గాలివాన బీభత్సంతో రైతులు నిరాశకు గురయ్యారు. అధికారులు పంట నష్టం అంచనా వేయాల్సి వుంది.



జాతి నిర్మాతకు జన నివాళి

వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏకొల్లు గ్రామ సర్కిల్ సమీపాన సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకొల్లు మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, నెలబల్లి మాజీ సర్పంచ్ జకరయ్యలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. ఇదేవిధంగా తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఐకెపి, బీసీ గురుకుల పాఠశాలల్లో అంబేద్కర్ జయంతి వేడుకలునిర్వహించారు.

ప్రజాశక్తి - పిచ్చాటూరు: అంబేద్కర్ జయంతి వేడుకలు పిచ్చాటూరు సాయిబాబా గుడి సమీపంలో ఎమ్మెల్యే



కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్ రెడ్డి, రజిని, పద్దు రాజు, జయచంద్ర నాయుడు, ఆయకట్టు ఛైర్మన్ రవి, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల్లో భాగంగా,



అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్‌బిఐ ఎసి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నెహ్రూ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో పన్నూరు సబ్‌స్టేషన్ పరిధిలోని పి.వి. గర్ల్స్ హోమ్‌కు ఆర్ఓ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను బహుమతిగా అందజేసింది. ఈ సందర్భంగా ఎస్‌బిఐ తిరుపతి రీజినల్ మేనేజర్ శ్రీ వెంకటేశ్వరులు, ఎస్‌ఈడబ్లుఎ తరపున శ్రీరాములు, నెహ్రూ యువజన సేవ సంఘం డైరెక్టర్ ప్రేమ్ కుమార్, హెచ్‌ఆర్ విభాగం ప్రతినిధులు, ఎస్‌ఈడబ్లుఎ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నాదముని, శ్రీరాములు, ఎజిఎస్ తిరుపతి, ఇతర ఎస్‌ఈడబ్లుఎ సభ్యులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.


ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొ పుత్తూరు పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అపరంజి, ట్రెజరర్ కుప్పయ్యల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం పలువురు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

13వ వార్డు, నందిమంగళంలోని అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేష్, జై భీమ్ నాయకులు వెంకటేష్,



కెవిపిఎస్ నాయకులు, విజయ్, కృష్ణమూర్తి తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి నాగలాపురం: అంబేద్కర్ జయంతిని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన




కార్యదర్శి దాసరి జనార్ధన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆముద ఆధ్వర్యంలో నాగలాపురం సుందరయ్య కాలనీలో ఘనంగా నిర్వహించారు. వెస్ట్ హరిజనవాడలోని కెవిపిఎస్ మురుగేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. ఎమ్మార్వో కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం నివాళు లర్పించారు. పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలం అక్క గారి పేట, పెళ్లకూరు, కానూరు, అన్ని ప్రభుత్వ



కార్యాలయాలు, రాజకీయ నాయకుల స్వగృహాలవద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మురళీ కృష్ణారెడ్డి, పేరం రమేష్ నాయుడు, జెడ్పిటిసి నన్ను ప్రిస్కిల్లా, బిజెపి నాయకులు ఎద్దుల నరేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పేరం మధు నాయుడు, కేవీ నాయుడు, బెన్నీ, చింతపూడి మునేష్, జాకబ్ తదితరులు అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించారు.

ప్రజాశక్తి - రామచంద్రాపురం: అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి మండల



పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి కోరారు. సోమవారం ఆర్ సి పురం లోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి జనార్ధన్ చౌదరి, ముద్దు కృష్ణారెడ్డి, కోరా హరి, చెరుకూరి రవి , వైఎస్సార్సీపీ పార్టీ నుండి మండల పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నెల్లేపల్లి వెంకటేషులు నివాళులర్పించారు.

మార్గదర్శనీయుడు డాక్టర్ అంబేద్కర్



ప్రజాశక్తి -కోట : సాంఘిక సంస్కరణలకు సమాజానికి వినియోగించిన త్యాగశీలి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని దళిత ఉద్యమ నాయకులు మీజూరు.మాధవ్, మీజూరు.మల్లికార్జున రావులు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక కార్ స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మీజూరు. మాధవ్,మీజూరు.మల్లిఖార్జున రావు,కర్లపూడి వెంకట రమణయ్య, అడ్వకేట్ దాసరి.అశోక్ కాంబ్లే,పనబాక హేమంత్,అడ్వకేట్ పుచ్చలపల్లి. రమణయ్య,పిండి కేశవ్,అన్ బిన్ సువడగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి,మీజూరు.శ్రీనివాసులు,రాజమణి, నాగేంద్ర,ప్రసన్ శ్రీహరి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డి ఆరోపణలు నిరాధారం : టిటిడి ఈవో శ్యామల రావు



ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిటిడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని చెప్పారు. సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోందన్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారు చేశారో లేబుల్ కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు, పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్‌లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. టిటిడి గోశాలలో 100 ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టిటిడి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలను నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈఓ తోసిపుచ్చారు. ఈ సమావేశంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, టీటీడీ డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్, ఇన్–చార్జ్ డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.